

కొడుకు.

వెంకటరాయులు శాంత్రాభ్ర్తుగ తండి లక్షలు సంపాదించక పోయినా, కుటుంబానికి అన్యాయం చెయ్యలేదు. ఆయన పోయే ముందు సంవత్సరం ఆడపిల్ల లిద్దరి పేరిట చెరో మూడు వేలు పది సంవత్సరాలకు ఫిక్సెడ్ డిపాజిట్‌లో వేశారు—అప్పటికి అమ్మాయిలు చదువు పూర్తి చేస్తారని తరవాత పెళ్ళి చెయ్యవచ్చని ఆయన ఆలోచన. తాను పదిహేను వేలకు జీవిత భీమాలో పాలిసీ తీసుకున్నారు. ఇవిగాక ఇంటి పైన అద్దెలు వస్తున్నాయి.

జీవిత భీమా నుండి పదిహేను వేలు రాగానే రమణ తన భాగం మూడు వేలు తన అక్కౌంట్‌లో వేసుకున్నాడు. రమణ ప్రవర్తన బాధాకరంగా ఉన్నా, తులశమ్మ మాట్లాడలేదు.

వెంకటరాయులు పోయిన ఈ ఏడు సంవత్సరాల నుండి తులశమ్మ గుట్టుగా సంసారం నడుపుతూంది. రాధ బి. ఎ. పాసైంది. మాధవి బి. ఎ. మూడవ సంవత్సరం చదువుతూంది.

రాధా, మాధవీల చదువును ఎస్. ఎస్. ఎల్. సి. తో ఆపమని పోరు పెట్టాడు రమణ. "వీళ్ళు పెద్ద చదువు చదివి ఉద్యోగాలు చెయ్యాలా, ఊళ్ళేలాలా? ఈ చదువు చాలు". అన్నాడు.

కాని, తులశమ్మకు భర్త మాటలు గుర్తు వచ్చాయి. ఒక రోజు ఆడపిల్లలిద్దరూ పరీక్షల కని శ్రద్ధగా చదువుతున్నారు. వెంకటరాయులు దూరంగా కూర్చుని చూస్తున్నారు. పాలు ఇవ్వడానికి తులశమ్మ వెళ్ళింది. భార్యను దగ్గర కూర్చోబెట్టుకుని, "తులసీ! అమ్మాయిలు చూడు—శ్రద్ధగా ఎలా చదువు కుంటున్నారో! ఒక వేళ నా కేమైనా అయితే వాళ్ళిద్దరినీ పెద్ద చదువులు చదివిస్తానని మాట ఇవ్వు. మెడిసిన్ చదివించలేక పోయినా, ఎమ్.ఎ. కాని, ఎమ్.ఎస్‌సి. కాని చదివించాలి. అప్పుడే వాళ్ళు తెలివి తేటలకు సార్థక్యం! చదివిస్తావు కదూ?" అన్నాడు. ఆ రోజు తులశమ్మకు ఏడుపు ఆగలేదు. "అలా మాట్లాడకండి. మీ కంటె ముందు నేనే వెళ్ళిపోతాను. మీ చేతుల మీదే నా అంత్యక్రియలు జరగాలి. ఇంకోసారి ఇలా మాట్లాడితే నా మీద ఒట్టే" అంది. కన్నీరు ధారగా వర్షించింది. అటువంటి వాక్యానే తన చెవులతో వినలేక పోయింది. ఏడుస్తున్న భార్య భుజాలపై చేతులు వేశారు వెంకటరాయులు. "తులసీ! ఏడవకు. భార్య కన్నీరు పెడితే భర్తకు, ఇంటికి అశుభం. ఎప్పుడూ నువ్వు నవ్వుతూ, సంతోషంగా ఉండాలి. కళకళ లాడే భార్య ముఖం చూస్తేనే భర్త మనసుకు ఆనందం. ఆమె సంతోషంగా ఉంటేనే భర్తకు జయం. నువ్వు కంట తడి పెడితే నేను భరించలేను. నేను చెప్పింది జరగక పోవచ్చు. అయినా, విధి నెవరూ తప్పించలేరు. భగవంతుడు నాకు నీ వంటి అనురాగమయి అయిన భార్యను, మంచి పిల్లలను ఇచ్చాడు. ఇప్పటివరకు అన్నీ సవ్యంగానే జరిగిపోయాయి. ఎప్పుడూ మగ పిల్లలకు తమ స్వార్థమే కాని, తలిదండ్రులు, అక్కా, చెల్లెళ్ళ బాధ్యత అంతగా పెట్టుకోరు. అందుకే నీ దగ్గర మాట తీసుకుంటున్నాను. ఇవ్వాళ అప్పుడప్పు,

—కుమారి బి. విజయలక్ష్మి



సాలంకృత చిత్రం—రాజేంద్ర (పాత గుంటూరు)

మీద వచ్చే అడ్డులతో వాళ్ళను ఎలాగైనా పెద్ద చదువులు చదివించు. విద్య వాళ్ళకు రాణింపు ఇస్తుంది. జీవితంలో ఎప్పుడూ ఉపయోగపడుతుంది. అదిగాక వాళ్ళిద్దరికీ చదువంటే ఎంత ఆసక్తో నీకు తెలుసు గదా! మాట ఇస్తావు కదూ!" తులశమ్మ చెయ్యి తన చేతిలోకి తీసుకుంటూ అడిగారు. తులశమ్మకు దుఃఖం ఆగలేదు. కాని, భర్త అడిగినందుకు—"అలాగే" అని మాత్రం అనగలిగింది.

వెంకటరాయుడు సంతోషంగా ఆమె చేతులను తన హృదయంపై ఉంచుకున్నారు, 'మాట మాత్రానికే భరించలేని ఈ కేల నిజంగా అలా జరిగితే ఎలా తట్టుకుంటుందో' అనుకుంటూ.

ఇది జరిగిన సంవత్సరానికి వెంకటరాయులుకు అకస్మాత్తుగా గుండె పోటు వచ్చింది. భార్యను దగ్గరికి పిలిచి, "నేను చెప్పింది గుర్తుంది కదూ? నువ్వు మరిచిపోవని నాకు తెలుసు, తులసీ! ఎప్పుడూ నీ సాహచర్యంలో ఉండాలని ఉన్నా, నాకా ప్రాప్తం లేదు. భగవంతుడు నన్ను ఏదైనా కోరుకోమంటే జన్మ జన్మలకు నువ్వే నా భార్యవు కావాలని కోరుకుంటాను. పిల్లలను చదివించి, పెళ్ళిళ్ళు చేసే యోగ్యత నాకు లేదు. ఇక వాళ్ళకి తల్లి, తండ్రి—అన్నీ నీవే! ధైర్యంగా ఉంటావు కదూ. . ." తరవాత ఆస్తి వివరాలు చెప్పి, కాగితాలతోబాటు బాధ్యతనుకూడా తులశమ్మ చేతుల్లో పెట్టి, పిల్లలను హృదయానికి హత్తుకుని, తులశమ్మ చేతుల్లో ప్రాణాలు వదిలారు.

ఒక్కొక్క స్మృతి జ్ఞాపకం వస్తుంటే గుండెను రంపంతో కోసినట్లు బాధ కలుగుతూంది. కన్నీళ్ళు జలజలా రాలాయి. ఆయన తన చేతుల్లోనే పోయారు. తనకు మాత్రం ఏమీ కాలేదు. తనకు హృదయం బదులు శిల ఉంచాడు భగవంతుడు. లేకపోతే అటువంటి బాధకు హృదయమైతే పగలకుండా ఉంటుందా? వెక్కి వెక్కి ఏడ్చింది తులశమ్మ.

భర్త మాటలు పదే పదే గుర్తుకు వస్తుంటే, ఆయన ఆశయం నిర్వర్తించడం కొరకు కన్నీళ్ళు తుడుచుకుని, రమణతో రాధను కాలేజీలో చేర్పించాలని పట్టు బట్టింది.

"వీళ్ళందరినీ భరించడమే కాకుండా వీళ్ళకు చదువులుకూడా ఒకటా?" అన్నాడు రమణ.

తులశమ్మ ఎంతో బాధ పడింది ఆ మాటలకు. చక్కగా చదువుకుంటున్న పిల్లలను ఎవరైనా చదివించనంటారే! తన సొంత చెల్లెళ్ళే కదా! అయినా, తాను సంపాదించిందేమైనా పెడుతున్నాడా? ఒక్క రోజైనా వాళ్ళకు ప్రేమతో ఏదైనా ఇచ్చాడా? వీళ్ళేనా సహోదరులు? ఆయన ఎంత ముందు ఆలోచనతో చెప్పారు! 'నేను లేకపోతే వీళ్ళ గతి ఏమయ్యేది?' అనుకుంది.

"ఇంకా పెళ్ళి చేద్దామా?" అంది రమణతో.

"అప్పుడే పెళ్ళా! పదిహేనేళ్ళకే ఏం తొందర వచ్చింది?" వ్యంగ్యంగా అడిగాడు. ఇంక మాటలను పొడిగించలేదు తులశమ్మ. "అమ్మాయి కాలేజీలో చేరుతుంది. ఇది మీ నాన్నగారి కోరిక! నా నిర్ణయం!" అంది.

తల్లి అంత దృఢంగా చెబుతూంటే రమణ కొంచెం జంకాడు. 'వీళ్ళిద్దరూ కాలేజీలో చేరి తనతో సమానంగా చదివితే తన గొప్పతన మేముంటుంది? అందులో వాళ్ళు బాగా చదువుతారు. అయినా, ఒక సంవత్సరం తరవాత చూద్దాం' అనుకుని, తల్లితో కఠినంగా—"పనిమనిషిని మానిపించేస్తున్నాను. ఆ ఖర్చయినా కలిసి వస్తుంది" అంటూ లేచి పోయాడు.

తులశమ్మ రమణ ప్రవర్తనకు ఎంతో బాధ పడినా, ఒక సమస్య పరిష్కారమైనందుకు సంతోషించింది.

* * *

రమణ భార్య లత ఒక్క పనికూడా చెయ్యదు. పిల్లలను చూడడం దగ్గిర నుంచి, చెట్లకు నీళ్ళు పొయ్యడం, సామాన్లు తోమడం, బట్టలుతకటం, వంట చెయ్యడం...అన్నీ రాధా మాధవీలే చెయ్యాలి. వీలైనంత వరకు సహాయం చెయ్యడం, అలిసిపోయినప్పుడు పోయి పడుకోవడం తప్ప తులశమ్మ ఏమీ చెయ్యలేక పోయేది. ఏమైనా మాట్లాడితే రమణ దానికి పెద్ద రాద్ధాంతం చేస్తాడు. వీధిలో అందరి ముందు చులకన.

'చదువు కోనిస్తే చాలు' అని అక్క చెల్లెళ్ళు కష్టమైనా చేసుకు పోయేవాళ్ళు.

ఉదయం అయిదు గంటలకు లేస్తే కాలేజీకి వెళ్ళే వరకూ పనితోనే సరిపోతుంది. కాలేజీ నుంచి వచ్చిన తరవాత వంటచేసి, చెట్లకు నీళ్ళు పోసి, భోజనాలు పెట్టి, సామానులు కడిగిపెట్టి, వంటిల్లు కడగడం ప్రతి సాయంత్రం ఉండే పని. తొందరగా పని పూర్తి చేసుకుని, అందరికీ భోజనాలు పెట్టి, తామిద్దరూ భోజనం చేసి కూర్చుని చదువుకునేవారు.

పి. యు. సి. లో రాధ ఫస్ట్ క్లాస్ తెచ్చుకుని బి. ఎ. ఇంగ్లీషు లిటరేచర్‌లో చేరింది. మాధవికూడా పుస్తకాల గొడవ ఉండదని, అక్క తీసుకున్న గ్రూపే తీసుకుంది. వాళ్ళ సబ్జక్టుల మీద చర్చలతో ఎన్నో రాత్రుళ్ళు గడిపే వారు. లేదా పని పూర్తి అయిన తరవాత ఇద్దరూ కలిసి సునీత వాళ్ళింటికి వెళ్ళే వారు.

సునీత, రాధ పి. యు. సి. లో క్లాస్ మేట్స్. బి. ఎ. లోకూడా ఇద్దరూ లిటరేచర్ తీసుకోవడం వల్ల ఆత్మీయు లయారు. ఇద్దరికీ రహస్యాలు లేవు. అందంగా, అణకువగా, ఎప్పుడూ ఫస్ట్ వచ్చే రాధ అంటే సునీతకు ఎంతో అభిమానం. ఎంతో ఉన్న వాళ్ళయినా, దర్పం లేకుండా నిర్మలంగా ఉన్న సునీతను చూస్తే రాధకు ఎంతో ఆదరం. సునీత వాళ్ళింటికి రాధా మాధవీ ఎప్పుడూ కలిసి వెళ్ళేవారు.

ఎక్కువగా అందరితో కలవని సునీత—రాధా మాధవీలతో అంతగా కలిసి పోవడం సునీత తండ్రికి ఎంతో ఆశ్చర్యంగా ఉండేది. అందులోనూ [illegible] ఉన్న అక్క చెల్లెళ్ళను ఆయన సునీతను చూసినట్లే చూసేవారు.

కాలేజీ నుంచి వచ్చేటప్పుడు తనతో పాటు వాళ్ళిద్దరినీ కారులో రమ్మని అడిగితే తమను కించపరిచినట్లను కుంటారని సునీత—రాధ, మాధవీలతో నడిచి వచ్చేది. ఒకరి నొకరు పూర్తిగా అర్థం చేసుకున్న వాళ్ళ స్నేహం లతలా పెనవేసుకు పోయింది.

* * *

మధుకర్ ఎప్పుడూ సునీతను ఏడిపించే వాడు. "ఎప్పుడు చూసినా రాధ ధ్యానమేనా— మరి నా గతేమిటి?"

సునీత నవ్వి ఊరుకునేది.

"భగవంతుడికి నేను సంతోషంగా నమస్కరిస్తున్నాను, తెలుసా?" అన్నాడు మధుకర్.

"మీరా! భగవంతునికి నమస్కారమా? ఎందుకు?"

"అబ్బ! ఇప్పుడు వరించింది నా దేవత. అది దారికి రాలేందుకో తెలుసా?" కవ్విస్తూ అడిగాడు మధుకర్.

"అబ్బ, చెప్పండి, బావా?" అంది సునీత.

"ఎంత చక్కగా ఉంది నా దేవి పలుకు! ఎప్పుడూ ఇలా మాట్లాడుతూ ఈ దీనుణ్ణి సేవలందు చెయ్య రాదూ?"

"పొండి, మీతో అసలు మాట్లాడను" అంది పక్కకు తిరుగుతూ సునీత.

"నువ్వు పక్కకు తిరిగితే నాకు తప్పుతుందా?" కుర్చీని ఆమె ఎదురుగా వేసుకుంటూ అన్నాడు మధుకర్.

సునీత నవ్వుతూ, "చెప్పరూ?" అంది.

"చెబుతున్నాను, విను. ఆ రాధ కనక మగవాడై పుట్టి ఉంటే, నాకను ఈ రాణి దక్కేది కాదు. అందుకే నేను దేవుడికి సంక్షిప్తంగా ఒక నమస్కారం పెట్టేశాను!"

సునీత ముఖం ఎరుపెక్కింది. "అవును. రాధ మగవాడైతే నేను తననే పెళ్ళి చేసుకునే దాన్ని" అంది నవ్వుతూ.

"చూశావా! ముందు వచ్చిన చెవుల కంటే వెనక వచ్చిన కొమ్ములు వాడి! నీతో అసలు మాట్లాడను." అలిగి కూర్చున్నాడు సుధాకర్.

కొంచెం సేపు చూసింది సునీత. కాని, నిజంగానే మాట్లాడ్డం మానేస్తే ఏదో వెలితిగా అనిపించింది.

'అమ్మో! బావకు నిజంగానే కోపం వచ్చినట్లుందే?' అనుకుంటూ, "బావా" అని పిలిచింది. పలకకుండా సునీత వైపు చూశాడు సుధాకర్. ఇంకా మాట్లాడకుండా ఉంటే సునీతకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. ఎప్పుడూ గలగలా మాట్లాడే బావ మాట్లాడక పోతే ఎలాగో ఉంది. ఏం చెయ్యాలో తెలియక భోజనం ప్లేటులో పెట్టి తీసుకు వచ్చి అతని ముందు పెట్టి, "భోజనం చేయండి" అంది.

సుధాకర్ మాట్లాడకుండా చూస్తూ కూర్చున్నాడు.

సునీతకు ఏడుపొకటే తరవాయి. కన్నీళ్ళను బలవంతంగా ఆపుకుని, కూర వేసి అన్నం కలిపి ముద్ద పెట్టబోయింది.

"ఊహూఁ" అన్నాడు సుధాకర్.

అతన్ని ఎలా మాట్లాడించాలో తెలియలేదు. ఆపుకుందామన్నా, కన్నీళ్ళు ఆగేట్లు లేవు. భోరున ఏడ్చేసింది.

"అరే, సునీ! ఏమిటిది! నే నేదో తమాషాకు అలా అంటే..."

సునీత మనస్సు కొంచెం తేలికయింది. "కోపం పోయిందా?" అంది.

"నీ మీద నాకు కోపమా? పిచ్చి సునీ! నువ్వేం చేసినా నాకు కోపం రాదు. నిన్నేదో సరదాకి ఆట పట్టిద్దామని చూస్తే నిజంగానే ఏడ్చేస్తున్నావే? మరి ఇంత సున్నితమా! అయితే, నా దేవిగారిని పువ్వుల మీదే కాని, ఆఖరికి నేలమీద కూడా నడిపించ కూడ దన్నమాట" అంటూ సుధాకర్ సునీత ముఖాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు.

వర్షం కురిసి వెలసిన ఆకాశంలా సునీత ముఖం తేటబడింది. సంతృప్తిగా సుధాకర్ హృదయంపై తల వాల్చింది.

"అయితే, రాధను చేసుకో వన్న మాటేగా! రా, భోజనం చేద్దాం!" అంటూ లేచాడు సుధాకర్.

సిగ్గుతో తల వాల్చుకుని ఇద్దరికీ భోజనం వడ్డించింది సునీత.

"సునీత చాలా సున్నితమైనది. ఎలా చూసుకుంటావో" అని నిశ్చయం చేసుకున్నప్పుడు మామయ్య అన్నమాటలు జ్ఞాపకం వచ్చాయి. వచ్చే నెల ఈ పాటికి సునీత తన భార్య అవుతుంది. ఊహా లోకంలోకి వెళ్ళిపోయాడు సుధాకర్.

* * *

రాధ, సునీత బి. ఎ. పాసయారు. రాధకు ఫస్టు క్లాస్ వచ్చింది. సునీతా, సుధాకర్‌ల వివాహం జరిగి నెల కావస్తూంది. సునీతను ఎమ్. ఎ. లో చేరమన్నాడు సుధాకర్. రాధనుకూడా చేర మంది సునీత. తులశమ్మ రాధను చదివించుదా మనుకుంది. ఈ మాటలు విని రమణ విరుచుకు పడ్డాడు. "ఆడవాళ్ళకు ఇంకా చదువేమిటి? నలుగురిలోను నా పరువు పోతుంది. వాళ్ళుగనక ఎమ్. ఎ.లో చేరితే నేను ఈ ఇంట్లో ఉండను. ఆ పైన మీ ఇష్టం."

తులశమ్మకు భగవద్ధ్యానమే శరణ్యం. రమణ మాటలు ఒక్కొక్కటే శూలాల్లా గుండెలో తగులుతున్నాయి. చెల్లెళ్ళను చక్కగా ఒక్క రోజూ పేరు పెట్టి పిలిచింది లేదు. కర్ణకఠోరంగా దద్దీ, మద్దీ అంటూంటే వినలేక చెవులు మూసుకోవలసి వస్తూంది. ఇటు వాళ్ళను చదివించడు, అటు పెళ్ళి మాట అసలే లేదు. ఏదొకైనా వాళ్ళను ఎమ్. ఎ. చదివించి, ఆయన కిచ్చిన మాట నిల బెట్టాలి. అయినా, ఏం చేసేదుంది? ఆ భగవంతుడే చూసుకుంటాడు. తులశమ్మ 'భగవద్గీత' పఠనంలో మునిగి పోయింది. ఏదైనా బాధ కలిగినప్పుడు కళ్ళు మూసుకుని విష్ణు అష్టోత్తర శతనామాలు లేక శివ అష్టోత్తర శత నామాలూ స్మరించడం తనకు అలవాటు. అలా చేస్తే ఆమెకు మనశ్శాంతి లభిస్తుంది. బాధ అంతా పోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. అప్పుడు 'భగవద్గీత' తీసి చదువుతుంది. భక్తి యోగాన్ని చదవడం మొదలు పెడుతుంది.

'భక్తియోగాన్ని ఎన్ని సార్లు చదివినా మళ్ళీ చదవాలనిపిస్తుంది' అనుకుంది తులశమ్మ.

* * *

ఆ రోజు సాయంత్రం రాధ జరిగిం దంతా సునీతతో చెప్పింది. అమ్మకు తను ఎమ్. ఎ. లో చేరటం ఇష్టం. కాని, అన్నయ్యకు ఇష్టం లేకుండా ఎలా చదవడం?

"ఒక రకంగా మీరు ఎమ్. ఎ. చదవ వచ్చు." అక్కడే ఉన్న సుధాకర్ అన్నాడు.

"ఎలా?" సునీత, రాధ ఒక్కసారే అడిగారు.

"వెంకటేశ్వర యూనివర్శిటీలో ఎమ్. ఎ. ప్రైవేటుగా చదవ వచ్చు. మీ రిద్దరూ అప్లై చెయ్యండి. ఇద్దరూ మన ఇంటి అడ్రసే ఇవ్వండి. మిగతా విషయాలు నేను చూసు కుంటాను."

సుధాకర్ సలహా రాధా, సునీతల కెంతో నచ్చింది. సునీతకు కూడా ఇప్పుడు ఇంటి బాధ్యత ఉండడం వల్ల, కాలేజీకి వెళ్ళడం కష్టమే! ఇలా అయితే పోస్టల్ ట్యూషను తీసుకుని ఇష్టంగా చదవ వచ్చు.

* * *

మాధవికూడా బి. ఎ. పాసైంది. అక్కలాగే మాధవికూడా ఎమ్. ఎ. కి ప్రైవేట్‌గా అప్లై చేసింది. ఇద్దరూ ఎమ్. ఎ. చదువుతున్నారు. ఈ విషయం తులశమ్మకు తప్ప, ఆ ఇంట్లో ఇంకెవరికీ తెలియదు. ఒకటి రెండు సార్లు చెల్లెళ్ళిద్దరూ చదవడం చూసినా, వాళ్ళిద్దరూ ఎప్పుడూ పుస్తకాల పురుగులే అను కున్నాడు రమణ.

* * *

రెండు సంవత్సరాలు గడిచి పోయాయి. మాధవి ఎమ్. ఎ. పూర్తి చేసింది. రాధ, సునీత ఎమ్. ఎ. ముందు సంవత్సరమే పూర్తి చేశారు. ముగ్గురూ కలిసి డిగ్రీ తీసుకో వచ్చని కాన్వొకేషన్‌కు అప్లై చెయ్యలేదు. రాధా, మాధవీలకు ఆ రెండు సంవత్సరాలలోనూ యూనివర్శిటీకి ఫస్టు వచ్చింది. బి. ఎ. డిగ్రీ పోస్టు లోనే తీసుకోవడం వల్ల ఈ డిగ్రీ అయినా యూనివర్శిటీకివెళ్ళి తీసుకోవా లంది సునీత. రాధ తల్లితో ఆ మాట చెప్పింది. తానుకూడా ఎప్పటినుండో తిరుపతి వెళ్ళాలనుకోవడం వల్ల తులశమ్మ రెండూ కలిసి వస్తాయని సరేనంది.

యూనివర్శిటీ వారిచ్చిన బంగారు పతకంతో ఎమ్. ఎ. డిగ్రీలను తెచ్చి తల్లి పాదాల దగ్గర పెట్టారు అక్కా చెల్లెళ్ళు. తులశమ్మ కళ్ళ నుండి ఆనంద భాష్పాలు జలజలా రాలాయి. ఇద్దరినీ రెండు చేతులతోను తీసుకుని హృదయానికి హత్తుకుంది. కళ్ళు మూసుకుని భర్తను తలుచుకుంది. 'మీ అభిమతాన్ని నెర వేర్చాను' అని మనసులోనే భర్తకు తెలిపింది.

సాయంత్రం సుధాకర్, తులశమ్మ, రాధ, మాధవి, సునీతలను తీసుకుని ఫోటోస్టుడియోకి వెళ్ళాడు. కాన్వొకేషన్ డ్రస్‌లో ముగ్గురినీ కలిపి, వేరు వేరు గాను, రాధా మాధవీ, తులశమ్మలను అందరితోను కలిపి ఫోటోలు తీయించాడు.

(సశేషం)



ఆలోచన — చిత్రం—దేవు దీక్షితులు ( ఒంగోలు )

(క్రిందటి సంచిక తరువాయి)

# విష్వా వాశి

**కుమారి బి. విజయలక్ష్మి**

రాత్రి పడుకున్నదే కాని, తులశమ్మకు నిద్ర రాలేదు. భర్త పోయి పదిసంవత్సరాలు దాటింది. 'ఇన్ని సంవత్సరాలు ఒంటరిగా నే నెలా బతికాను?' అనుకుంది పట్టరాని దుఃఖం వచ్చింది. కన్నీళ్ళు ఆపినా ఆగడం లేదు.

'ఇన్ని సంవత్సరాలు వీళ్ళను చదివించి ఆయన ఆశయం నెరవేర్చాలని బతికాను. ఈ రోజు అది పూర్తి అయింది. ఇంక నే నెందుకు బతకాలి? నన్ను మీ దగ్గిరికి తీసుకు వెళ్ళరూ?' అని మనసారా భర్తను ప్రార్థించింది. ఆ దుఃఖంతోనే కన్నులు మూతపడిన తులశమ్మకు వెంకట రాయలు కనిపించారు. ఆమె తలని తన ఒళ్ళో పెట్టుకున్నారు. "ఏడుస్తున్నావా, తులసీ! నే నెక్కడికి వెళ్ళాను? నే నెప్పుడూ నీ తోనేఉన్నాను. చావు శరీరానికి కాని ఆత్మకుకాదు. ఇది నీకు తెలియనిదా? నువ్వుకూడా వచ్చేస్తే పిల్లల పెళ్ళిళ్ళు ఎవరు చేస్తారు? చదివించగానే బాధ్యత తీరిపోతుందా? రమణ తన కూతురు పెళ్ళి చెయ్యాలని తొందర పడుతున్నాడు. కాని, చెల్లెళ్ళకు పెళ్ళి కాలేదనే ధ్యాసే లేదు! నువ్వుకూడా లేకపోతే వాళ్ళ గతేమిటి? వాళ్ళిద్దరికీ తగిన సంబంధం చూసి పెళ్ళి చేస్తావు కదూ?" తల నిమురుతూ అన్నారు.

తులశమ్మకు మెలకువ వచ్చింది. రాధ తనను లేపింది—"ఏమిటమ్మా కలవరిస్తున్నావు?" అంటూ. మాధవి కూడా లేచి కూర్చుంది. తులశమ్మకు ఎంతో సంతోషంగా ఉంది. "నాకు మీ నాన్న కలలో కనిపించారమ్మా" అని జరిగిందంతా చెప్పింది. అక్కా చెల్లెళ్ళ కళ్ళు చెమర్చాయి.

టైము చూస్తే నాలుగైంది. ఇక ఎవరికీ పడుకో బుద్ధి కాలేదు. ఆరు గంటలకు తిరుపతి వెళ్ళాలి. కాలకృత్యాలు తీర్చుకొని బట్టలు సర్దారు. సునీత, సుధాకర్‌లు కూడా లేచారు. అందరూ కలిసి ఆరు గంటలకు కాలినడకన ఏడు కొండల పైకి ఎక్కడం మొదలు పెట్టారు. కబుర్లలో ఏడు కొండలు ఎక్కడం అంత కష్టమనిపించలేదు. మధ్యాహ్నానికి తిరుమల చేరుకున్నారు.

చేతిలో ఉన్న ఏర్ బాగ్‌లను అద్దెకు తీసుకున్న ఇంటిలో పెట్టి శ్రీనివాసుని దర్శనానికి వెళ్ళారు.

మనసు కెంతో ఆహ్లాదంగా ఉంది, ఆలయాన్ని చూస్తుంటే. ప్రశాంతతకు ప్రతిరూప మన్నట్లుంది, శేషాద్రి శిఖర వాసుని ఆలయం. 'భువిపై వెలసిన వాసుదేవుని చూసిన కొలది చూడాలనే ఆరాటం కలుగుతుంది! ఎంత చూసినా తనివి తీరని శాంతి స్వరూపం దమూర్తి ఆ సుందర మూర్తిని అనుదినము కొలవగలిగినవారే కదా అదృష్టవంతులు అనుకొంటూ, వేంకటేశ్వరుని దర్శించి, ఆకాశగంగ, పాప వినాశనం చూసి అందరు గృహోన్ముఖులయారు.

* * *

మరునాడు ఉదయం లేచి చూస్తే ఆరు గంటలు దాటింది. ప్రయాణపు బడలిక వలన హాయిగా నిద్ర పట్టింది. సమయం తెలియలేదు. చాలా ఆలస్య మైందే అనుకుంటూ లేచారు అక్కా చెల్లెళ్ళు.

తులశమ్మ పూజ చేస్తోంది. నెమ్మదిగా వచ్చి రమణ తల్లి పక్కన కూర్చున్నాడు. ఏ నాడు లేనిది ఈ రోజు పెద్ద కొడుకు పూజ గదిలోకి రావటం తులశమ్మకు ఆశ్చర్యం కలిగించింది. పూజ పూర్తి అయిన తరవాత రమణ మెల్లగా చెప్పాడు: "అమ్మా! నిన్న వాళ్ళు వచ్చి మన అమ్మాయిని చూసి వెళ్ళారు. అమ్మాయి వాళ్ళకు నచ్చింది. అబ్బాయి ఇంజనీరింగు మూడవ సంవత్సరం చదువుతున్నాడు. మంచి కుటుంబం. నాకు, మీ కోడలికి అబ్బాయి నచ్చాడు. నిన్నే నిశ్చయతాంబూలాలు తీసుకున్నాం."

తులశమ్మ ఒక్క క్షణం శిలాప్రతిమ అయింది. రమణ మాటలు అర్థం కావడానికి కొంచెం సేపు పట్టింది. అంటే, తన కూతురికి నిశ్చయం చేసుకున్నా డన్న మాట. ఇరవై ఏళ్ళు దాటిన చెల్లెళ్ళ పెళ్ళిళ్ళకు లేని తొందర పన్నెండేళ్ళు నిండిన కూతురికి వచ్చిందన్న మాట. నిన్నేనా స్వార్థమంటారు? అయినా, ఇంత స్వార్థమా? ఆఖరికి లోక భీతి కూడా లేకుండా పోయిందే! ఆశ్చర్యం, దుఃఖం పెనవేసుకు వచ్చాయి. అన్ని భావాలను అణచి—"కట్నం ఎంత?" అని అడిగింది.

"ఆడపడుచుల లాంఛనాలతో కలిపి పదివేలు" అని మళ్ళీ, "అయినా, ఇంజనీరింగు పూర్తి అయితే ఇరవై వేలు పైనే అడుగుతారు. అందుకే వెంటనే నిశ్చయం చేసుకున్నాము. నీకు ముందు చెప్పడానికి వీలులేకపోయింది" అన్నాడు.

తులశమ్మకు ఆ మాటలకు నవ్వు వచ్చింది. అన్ని ఏర్పాట్లు చేసుకున్న తరవాత ఇప్పుడు ఈ మాటలు! తన కన్నీళ్ళు తుడవడానికా? అందుకేనా తిరుపతి వెళదాం అనగానే వెంటనే ఒప్పుకొన్నాడు! ఎంత దూరాలో చన తోచేశాడు!

తల్లి ఏమీ మాట్లాడలేక పోవడంతో తనే— "పెళ్ళి అన్నవరం కొండ మీద చేద్దా మనుకుంటున్నాము. వచ్చే నెల 10 వ తారీఖు రాత్రి ఏడు గంటల పది హేను నిమిషాలకు ముహూర్తం" అన్నాడు.

తులశమ్మ ఏమీ మాట్లాడలేదు. రమణ నెమ్మదిగా లేచి వెళ్ళిపోయాడు, తన బాధ్యత తీరిపోయినట్లు. తులశమ్మ నిస్సహాయంతో ఆవేదనతో రగిలిపోయింది. దుఃఖం కట్టలై ప్రవహించింది. ఎదిగిన కూతుళ్ళకు పెళ్ళి కాకుండా మనవరాలు పెళ్ళి నిశ్చయమయిందని తలుచుకుంటే మనసు శూలంతో పొడిచినట్లుంది. 'భగవంతుడా! ఈ శిక్ష పగవాడికి కూడా వద్దు' అని గది తలుపులు వేసి కన్నీళ్ళను ఆపుకోవడానికి ప్రయత్నం చేసింది. కాని, ఆమె అశ్రువులు ధారలై ప్రవహించాయి. చెల్లెళ్ళ పెళ్ళి చెయ్యాలని అన్నకు బాధ్యత లేదు. ఇక వాళ్ళ కెవరు సంబంధాలు చూస్తారు! అంటులోగా కూతురు పెళ్ళి కాకుండా మనవరాలి పెళ్ళి చేస్తున్నారేమని బంధువులందరూ ప్రశ్నిస్తే ఏం సమాధానం చెపుతుంది? 'వాళ్ళ పెళ్ళిళ్ళు జరుగుతాయా? నేను చూడగలుగుతానా?' తలుచుకున్న కొలది దుఃఖం అధికమైంది. 'ఇంకా ఎన్ని శిక్షలు అనుభవించాలి నేను? ఎందుకీ చిత్రవధ? పరమేశ్వరా! నన్నెందుకు పుట్టించావు? ఇవన్నీ చూడమనా?'

కాఫీ తెచ్చిన మాధవి ఏడుస్తున్న తల్లిని చూసి ఆత్రతగా "ఏమైందమ్మా?" అంది.

కూతురికి ఏమని చెప్పాలి! వాళ్ళు పెళ్ళికి ఎలా వస్తారు? వచ్చినా బంధువుల ప్రశ్నలకు తట్టుకోగలరా? తిరుపతి వెళ్ళివచ్చామనే సంతోషమంతా మరిచిపోయింది. "మీ అన్నయ్య, వదిన జ్యోతి పెళ్ళి నిశ్చయం చేసుకున్నారట! నిన్న ముహూర్తాలుకూడా పెట్టుకున్నారట." చెప్పలేక చెప్పింది.

మాధవి ముఖం వివర్ణ మయింది. "అక్కకు పెళ్ళి కాకుండా అన్నయ్య జ్యోతి పెళ్ళి నిశ్చయించాడా?" ఎంతో బాధగా అంది.

తులశమ్మ ఏమీ మాట్లాడలేదు ఎంతసేపటికీ రాకపోయేసరికి మాధవి వెతుక్కుంటూ వచ్చిన రాధ తల్లి, చెల్లెలు విషణ్ణ వదనాలతో ఉండడం చూసింది. జరిగింది తెలుసుకుంది. రాధకు తన పెళ్ళి కాలేదనే బాధ లేదు. అన్నిటినీల సర్వేశ్వరుడే చూసుకుంటాడు. అసలే తల్లి ఆరోగ్యం అంత బాగాలేదు. ఆమె కేమౌతుందోనని బాధపడింది.

* * *

రమణ చేసిన పని రాధా మాధవిల కంటె సునీతకే ఎక్కువ బాధ కలిగించింది.

"మనీ, బాధపడకు. రోజు లెప్పుడూ ఒక రకంగా ఉండవు. నీ స్నేహితురాళ్ళిద్దరికీ తగిన వాళ్ళను మనం చూద్దాం"

అన్నాడు మధాకర్. భర్త మాటలకు సునీత ముఖంలో వెలుగు వచ్చింది.

• • •

"ఏరా, గోపాల్! పెళ్ళెప్పుడు చేసుకుంటావు? చదువైన తరవాత ఉద్యోగమన్నావు! ఉద్యోగం వచ్చింది." అడిగాడు మధాకర్— స్నేహితుడు, దూరపు బంధువు అయిన గోపాలకృష్ణని. ఇంజినీరింగు పాసై ఏదో కంపెనీలో జూనియర్ ఇంజినీర్‌గా చేరాడు గోపాల్, ఈ మధ్యనే.

"నువ్వు అదృష్టవంతుడివిరా! చక్కటి అనుకూలవతి అయిన భార్య దొరికింది. అందరికీ ఆ అదృష్టం ఉండద్దూ?"

"నీ అదృష్టానికేం వచ్చిందిరా? నీకేం తక్కువైందని?"

"నాకు అందరిలాగే వివాహమంటే కొన్ని అభిప్రాయాలున్నాయి. ఇంత వరకూ నా ఆశయానికి తగిన అమ్మాయి కనిపించలేదు. అదీగాక ఇంకో కారణం కూడా ఉంది."

"ఏమిటేరా అది?"

"నీకు రజనీకాంత్ తెలుసుకదూ?"

"ఊఁ— తెలుసు."

"ఒకప్పుడు బాగా ఉన్నవాళ్ళు. మొదట్లో మా పరిస్థితి బాగుండనప్పుడు నా చదువుకి సహాయం కూడా చేశాడు. చాలా మంచి వాడు. ఇప్పుడు వాళ్ళు బాగా చితికిపోయారు. వాడికి కూడా పెళ్ళి కాలేదు. వాడికి పెళ్ళి అయితేనే గాని నేను చేసుకోను." దృఢంగా అన్నాడు గోపాల్.

"రజనీకాంత్ ఏం చదివాడు?"

"మెడిసిన్ పూర్తి చేశాడు. ఆఖరి సంవత్సరంలో ఉన్నప్పుడే వాళ్ళ నాన్నకు వ్యాపారంలో బాగా నష్టం వచ్చింది. ఇప్పుడు వాడు సంపాదిస్తేనే గాని కుటుంబం జరగదు."

"కట్నం ఎంత అడుగుతున్నాడు?"

"కట్నం తీసుకోవడం వాడికి ఇష్టం లేదు. కాని, వాళ్ళ కుటుంబ పరిస్థితికి అమ్మాయి ఉద్యోగం చెయ్యాలని నమ్మింది. చదువుకున్న అమ్మాయి కావాలి!"

మధాకర్ తేలికగా ఊపిరి పీల్చుకున్నాడు. "గోపాల్, మీ ఇద్దరి ఆశయాలకు తగిన అమ్మాయిలను చూపిస్తాను—చూస్తావా?"

గోపాల్ ఆశ్చర్యంగా చూశాడు. "తప్పక చూస్తాను. ఎవరు వాళ్ళు? నీకెలా తెలుసు? ఎలా ఉంటారు? ఏం చదువుకున్నారు?"

"అబ్బబ్బ! అన్ని ప్రశ్నలు ఒక్కసారే అడుగుతావేం? వరసగా విను. రాధ, మాధవి అక్కా చెల్లెళ్ళు. సునీత స్నేహితులు. చక్కగా ఉంటారు. ఇద్దరూ ఎమ్. ఎ. పాసయ్యారు. మంచి కుటుంబం. చాలా?" అడిగాడు మధాకర్.

"అమ్మాయిలను గురించి, వాళ్ళ కుటుంబం గురించి నేను హామీ ఇస్తాను. చూస్తానంటే చెప్పు, సునీతతో చెబుతాను!"

"మధూ, ఏమీ అనుకోకు! ఒక వేళ నాకు గాని, అమ్మకు గాని వాళ్ళు నచ్చకపోతే, వాళ్ళు బాధ పడతారు. వాళ్ళ ఫోటో ఉంటే ఇవ్వు. అమ్మకు, రజనికి చూపించి ఉత్తరం వ్రాస్తాను."


"అలాగే!" అని మధాకర్ తిరుపతిలో తీసిన ఫోటోలను ఇచ్చాడు.

• • •

గోపాల్, రజనీకాంత్‌లకు, వాళ్ళ తల్లిదండ్రులకు రాధా, మాధవి నచ్చారు. మధాకర్, సునీతను వచ్చి తులశమ్మకు ఈ సంతోషవార్త తెలిపారు.

"గోపాల్, రజనీకాంత్‌ల గురించి మీకు ముందే చెప్పానుగా! అమ్మాయిలు నచ్చారని ఉత్తరం వ్రాశారు. నిశ్చయ తాంబూలానికి మంచి రోజు చూసి చెప్పండి. ముహూర్తాలు కూడా పెట్టుకుందాం."

మధాకర్, సునీత వెళ్ళిన తరవాత లవణను పిలిచి తులశమ్మ రెండు సంబంధాలను గురించి చెప్పింది.



"వాళ్ళ కుటుంబాలను గురించి తెలుసుకోకుండానే మాట ఇచ్చేశావా? పెద్దవాణ్ణి నే నున్నానన్న మాట మరిచి పోయావా? సుధాకర్ కున్న విలవ నాకు లేదు" అంటూ చిటపటలాడాడు.

"అదేమిటేరా, గోపాలకృష్ణ సుధాకర్ బంధువేనట. అన్ని విషయాలు తెలుసుకునే సుధాకర్ నాతో ఆ మాట చెప్పాడు."

"అన్నీ అయిన తరవాత ఇంక నాతో చెప్పట మెందుకు? అన్నిటికీ నీకు ఆ సుధాకర్ ఉన్నాడుగా!" అంటూ కోపంగా లేచి పోయాడు.

తులశమ్మ విస్తుపోయింది, ఆ మాటలకు. సంబంధాలు చూసింది, తమ ఇంట్లోనే పెళ్ళి చూపుల ఏర్పాటు చేసింది, పెళ్ళికుదిర్చింది—అన్నీ సుధాకర్, సునీతలే. అన్న అయి ఉండి తన బాధ్యత తను నిర్వర్తించక పోతే, ఆ పని సుధాకర్ నిలబడి చేస్తే తనకు తలవంపు. అమ్మ పెట్టదు, అడుక్కోనీయదు అన్నట్లుంది. చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళు చెయ్యాలని ఒక్క రోజైనా ఆలోచించాడా? సంబంధాలు చూశాడా? విరక్తిగా నవ్వుకుంది తులశమ్మ.

రాధ— గోపాలకృష్ణ, మాధవి—రజనీకాంత్‌ల వివాహాలు తిరుపతిలో నిరాడంబరంగా జరిగిపోయాయి. తులశమ్మ



హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి
లింటాస్-CX.13-203 TL

తెరలు తెరలుగా బాధ వస్తోంది. ఇదేనా కడుపు శోకం అంటే?

స్వార్థపరుడైనా, మంచి వాడైనా, చెడ్డవాడైనా తల్లికి కొడుకు కొడుకే. ఇన్ని సంవత్సరాలు తన స్వార్థంతో అందర్నీ బాధ పెట్టినా, ఇప్పుడు కొడుకు పడుతున్న బాధను తులశమ్మ గుండె తరుక్కుపోతోంది. అటు పక్క ఇరవై ఏళ్ళయినా నిండని మనుమరాలు జీవితసుఖాలన్నిటికీ దూరమైపోయిందని బాధ. ఈ దుఃఖానికి అంతు లేదు. ఏదో ఒక హిందీ పాట గుర్తు వచ్చింది.

"ఓ మనసా! జీవితం దుఃఖమయమని ఎందుకు చింత పడుతావు? దుఃఖం ఎప్పుడూ మనతోనే ఉంది. సుఖం అప్పుడప్పుడు వచ్చి క్షణ కాలం ఉండి పోతూంటుంది. దుఃఖం ఎప్పుడూ మనతోనే ఉంది."

ఎవరు వ్రాశారో కాని, ఇది నిజం! అయినా, జ్యోతి పుట్టినప్పుడు జ్యోతిష్కులు అదృష్టవంతురాలు అని చెప్పారని తన భర్త చెప్పారు. మరి ఈ దురదృష్టం ఏమిటి? 'దాని జీవితంలోకి మళ్ళీ వెలుగు వస్తుందా?...' అనుకుంటూ కొడుకు గదిలోకి వెళ్ళింది. ఎప్పటి లానే రమణ కిటికీలో నుండి బయటకు చూస్తూ కూర్చున్నాడు. అడుగుల చప్పుడుకు తిరిగి చూశాడు. చాలా రోజులకు తల్లి తన గదిలోకి వచ్చింది. "రా, అమ్మా" అని మంచం మీద కూర్చోమన్నాడు.

నలభై ఏళ్ళు నిండీ నిండని రమణ చిక్కిపోయి, ముఖం ముడతలు పడి అరవై ఏళ్ళ వాడిలా కనిపిస్తున్నాడు. అందుకోసం చెయ్యి పనిచెయ్యటం లేదు. కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"ఎన్ని రోజు లిలా బాధ పడుతూ కూర్చుంటావు? నువ్వే ఇలా ఉంటే జ్యోతి సంగతి ఎవరు చూస్తారు? బి. కామ్. ఫస్టున పాసైంది కదా! పై డిగ్రీలో చేర్పిస్తే చదువులో పడి, కొంత బాధ తగ్గుతుంది."

తల్లి మాటలకు ఆలోచనలో పడ్డాడు రమణ. నిజమే! అమ్మాయిని ఎమ్.కామ్.లో చేర్పిస్తే కొంతవరకు బాధ మరిచిపోతుంది. "నాకీ ఆలోచన రాలేదమ్మా! సుధీర్‌ను రేపు అప్లికేషన్ తీసుకుని రమ్మంటాను. దాన్ని పూర్తి చేసి వెయ్యమని నువ్వే జ్యోతితో చెప్పమ్మా" అని, "అదుగో, సుధీర్ వచ్చినట్టున్నాడు" అన్నాడు.

"సుధీర్, ఇలా రా!"

"ఏమిటి, నాన్నా?"

"రేపు యూనివర్సిటీకి వెళ్ళి ఎమ్. కామ్. అప్లికేషన్ తీసుకు రా!"

"ఎందుకు?" విసురుగా అడిగాడు.

"ఎందుకేమిటి? జ్యోతి అప్లై చెయ్యడానికి!"

"ఏమిటీ! జ్యోతిని అప్లై చెయ్యమంటున్నారా? నా పరువు ప్రతిష్ఠ లేమవాలి?"

"ఏమిటిరా నువ్వూ, నీ పరువూ?" కోపంగా అన్నాడు రమణ.

"అవును. ఇన్ని రోజులు మొగుడు వదిలేశాడా? మీ అక్కను చదివిస్తున్నారా? అని అందరూ అడిగారు! ఇప్పుడిక కాలేజీలో చేర్పిస్తే అందరూ అనే మాటలకు నేను తలవొత్తుకు తిరగాలా, వద్దా?"

"ఎవ్వడ్రా అనేది! ఏమైనాసరే, జ్యోతి యూనివర్సిటీకి అప్లై చెయ్యవలసిందే."

"అదే మీ మాటైతే, నాన్నా, నేనూ చెబుతున్నాను. దాన్ని కనక ఎమ్.కామ్.లో చేర్పిస్తే నేను ఇంట్లో ఉండను. ఆపైన మీ ఇష్టం." చరచరా వెళ్ళిపోయాడు సుధీర్.

అనుకోని ఈ జవాబుకి రమణ కొయ్యబారి పోయాడు. పక్కకు తిరిగి తల్లి ముఖం లోకి దీనంగా చూశాడు. ఆ చూపులో ఎన్నో భావాలు... తులశమ్మ మనసు కరిగిపోయింది.

"జ్యోతిని ఎమ్. కామ్. చదివించే బాధ్యత నాది. నువ్వు బాధ పడకు" అంది, కొడుకు భుజాల మీద చేతులు వేసి. రమణ ముఖం సంతోషంతో వెలిగింది. 'కష్టాల లోనే మంచితనం విలువ తెలుస్తుంది మనుష్యులకు. అమ్మ ఎంత మంచిది. ప్రేమమూర్తి. తన సుఖమే ఆమె సుఖం. తన దుఃఖమే ఆమె దుఃఖం' అనుకున్నాడు రమణ. ఆప్యాయంగా ఆమె ఒడిలో తల పెట్టుకుని పడుకున్నాడు.

"జ్యోతి ఏదమ్మా?" అడిగాడు రమణ.

"లోపల ఉన్నట్లుంది—పిలుస్తాను."

"ఏమిటి, నాన్నా?" చేతిలో పుస్తకంతో వస్తూ అంది జ్యోతి.

లేచి కూర్చున్నాడు రమణ. మనసంతా కలతగా ఉంది. ఎంత వద్దన్నా కొడుకు మాటలే గుర్తు వస్తున్నాయి. బలవంతంగా మనసును మళ్ళించి, "ఏమిటమ్మా చదువుతున్నావు" అని అడిగాడు.

'భగవద్గీతలో అష్టాదశాధ్యాయం చదువుతున్నాను. ఎన్నిసార్లు చదివినా మళ్ళీ చదవాలనిపిస్తుంది. ఈ చివరి శ్లోకాల అర్థం చదవనా, నాన్నా! ఎంత భావం వీటిలో ఇమిడి ఉందో!"

"చదువమ్మా" అని యాంత్రికంగా అన్నాడు.

జ్యోతి చదివింది.

"విన్నావా, నాన్నా! ప్రతి మనిషి తన కర్మానుసారంగా సుఖ దుఃఖాలను అనుభవిస్తాడు. ఈనాడు దుఃఖంవస్తే అది మనం ఒకనాడు చేసిన దానికి ప్రతిఫలం!"

"అవును, రమణా! అది ముమ్మాటికీ నిజం! అది మనిషి జీవితంలో ప్రతి నిమిషం ప్రతిఫలిస్తూంటుంది. మనం చేసిన మంచి మనను కాపాడుతుంది. మనం చేసిన చెడు మనకే తిరిగి వస్తుంది. అది ఈ జన్మలోదైనా, పూర్వజన్మలోదైనా, అనుభవించవలసిందే. మనిషికి స్వర్గం నరకం భువిమీదే ఉన్నాయి. ఇంకెక్కడో లేవు. కేవలం మనం చేసిన కర్మ ఫలితమే మనం చూసేది. అందుకే మనుష్యులను భగవంతుడు వారి వారి కర్మానుసారంగా కీలుబొమ్మలవలె ఆడిస్తున్నాడని చెప్పాడు. కాని. ఎన్ని కష్టాలు వచ్చినా, ఎప్పుడూ ఆ భగవంతుని నమ్మినవారికి ఆయన శరణమిచ్చి కాపాడతాడు" అంది తులశమ్మ గంభీరంగా.

'నేను పూర్వజన్మలో ఏదో ఘోర పాపం చేశాను. అందుకే నాకీ శిక్ష' అనుకుంది జ్యోతి మనసులో.

రమణకు జ్యోతి చదివిన గీతోపదేశాన్ని, తల్లి మాటలను వింటుంటే గత స్మృతులు మనసులో మెదిలాయి. మనం చేసిన పనులకు ప్రతిఫలమే మనకు లభిస్తుంది—అది మంచైనా, చెడ్డదైనా ఆలోచించిన కొద్దీ గత జీవితమంతా కళ్ళ ముందుకు వచ్చింది. సుధీర్ రోజూ జ్యోతినంటున్న కఠినోక్తులు మనసులో మెదిలాయి. ఈవేళ వాడు దాన్ని "ఎమ్. కామ్.లో చేర్పిస్తే నేను ఇంట్లో ఉండను" అన్నాడు. తాను సరిగ్గా ఇదే మాట అన్నాడు, రాధను ఎమ్. ఏ. లో చేర్పిస్తానని అమ్మ అన్నప్పుడు. తాను ఏనాడూ చెల్లెళ్ళతో మంచిగా, నవ్వుతూ మాట్లాడలేదు. ఆఖరికి కాలేజీలో చేరితే పని మనిషిని మాన్పించి, వాళ్ళచేత పని చేయించాడు. ఇరవై ఏళ్ళు దాటినా వాళ్ళకు పెళ్ళి చెయ్యకుండా స్వార్థంతో పన్నెండేళ్ళకే జ్యోతి పెళ్ళి చేశాడు. తల్లిని, చెల్లెళ్ళని ఎంతో కష్టపెట్టాడు. అందుకేనేమో జ్యోతిని కాపరానికి కూడా పంపలేక పోయాడు. ఇంట్లో ఉన్నంత కాలం చెల్లెళ్ళను ఏడిపించినందుకే ఈ చెయ్యి పడిపోయింది. నలభై ఏళ్ళైనా నిండీ నిండక ముందే తాను ఏ పనీ చెయ్యలేని వాడయాడు. తానెంత కష్టపెట్టినా పల్లెత్తు మాట అనలేదు వాళ్ళు. ఎప్పుడూ దైవాన్ని నమ్మి తమ పని చేసుకుపోయారు. తలుచుకున్న కొద్దీ తాను వాళ్ళను ఎంత కష్టపెట్టింది ఒక్కొక్కటి గుర్తుకు వస్తూంది. తాను ఇంటికి పెద్దవాడై ఉండీ వాళ్ళకు అన్యాయం చేశాడు. అయినా, వాళ్ళ మంచితనమే వాళ్ళను కాపాడింది. భగవంతుడే వాళ్ళ జీవితాలను తీర్చిదిద్దాడు. తాను చేసిన పాపమే తనను




దహించివేస్తోంది. సుధీర్ జ్యోతిని కఠినంగా పోట్లాడితే మనసు విలవిల లాడి పోతుంది. ఆరోజు తాను చెల్లెళ్ళను కఠినంగా పోట్లాడుతూంటే అమ్మ ఎంత బాధపడి ఉంటుందో ఇప్పుడు తెలుస్తోంది. అయినా, వాళ్ళెంత మంచి వాళ్ళు! వాళ్ళకు తానెంత అన్యాయం చేసినా, ఈనాడు ఏమీ జరగనట్లు వచ్చి తనను కష్టంలో ఆదుకున్నారు. తన చెల్లెళ్ళు మనుష్యులు కారు; దేవతలు. వాళ్ళను బాధ పెట్టినందుకే తన కీ ఘోరశిక్ష. చేతినో ముఖం దాచుకున్నాడు. 'భగవాన్! నేను పాపిని. నన్ను ఇంకా శిక్షించు! కాని, కాని, నా జ్యోతి ఏ పాపమూ ఎరగదే! దానికెందుకీ శిక్ష? నా ప్రాణమైనా తీసుకొని దాని జీవితాన్ని బాగు చెయ్యి. నా కిదొక్కటే కోరిక! నిన్ను నమ్మినవాళ్ళను నీవు కాపాడతావట. నా జ్యోతి నిన్నే నమ్మింది. దాని జీవితానికి వెలుగు చూపించు.' ప్రార్థించాడు రమణ.

"బాధపడకు, నాన్నా! కర్మ ఫల ఎవరికీ తప్పదు" అంటూ జ్యోతి 'భగ ద్గీత'ను తీసుకొని తన గదిలోకి వెళ్ళింది.

తను చేసిన పాపాలు మనసును తొలి



# మీరు మొటిమలకి వాడే క్రీమ్ కేవలం చికిత్సచేస్తే చాలదు– దానితోబాటే మచ్చలు పడకుండా నిరోధించేందుకు వాడండి




# ఎస్కమెల్*
## మొటిమలకి వాడే క్రీమ్





మీరు గనక జాగ్రత్తగా లేకపోతే, మొటిమలు మానిన తర్వాత, కూడా వికారంగా వుండే మచ్చలు నిలవచ్చు అలాకాకుండా ఉండాలంటే, మొటిమల్ని చేత్తో ముట్టుకోవద్దు (దురదపెట్టే మనసైనా సరే!). ఆపైన ఎస్కమెల్ వాడండి. ఇది మొటిమలు తగ్గే చికిత్స చేస్తూ, వాటి తాలూకు మచ్చలు నిలవకుండా చేయగలుగుతుంది.



చేత్తో ముట్టుకో కండేం; చేతితో మొటిమల్ని గిల్లినా, గోకినా ముట్టుకున్నా, అవి పాకుతాయి



ఎస్కమెల్‌ని తడి దూది ముక్కతో మీ ముఖానికి రాయండి



ఎస్కమెల్‌తో, అంటువ్యాధులు రాకుండా చేస్తూనే, చర్మానికి [illegible] మొటిమల్ని [illegible]

ఇది డాక్టర్లు సిఫార్సు చేసే మొటిమలకు వాడే క్రీమ్

**SK&F** స్మిత్ క్లయిన్ అండ్ ఫ్రెంచ్ ఉత్పాదన
* ఎస్కమెల్, రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

లింటాస్-ESK.2-203 TL

"సుధీర్, ఇలా రా! నీతో మాట్లాడాలి." పిలిచాడు రమణ.

"ఏమిటి, నాన్నా?"

"నా ఆరోగ్యం అంత బాగాలేదు. అయినా, నన్ను గురించి నాకు బాధ లేదు. జ్యోతిని గురించే నా బాధంతా. దాని స్వభావం నీకు తెలుసుగా! కావాలని ఏదీ నోరు తెరిచి అడగదు. బాబూ! నేను నిన్నొక్కటే కోరుతున్నాను. దాన్ని ఎప్పుడూ కష్టపెట్టకు. జ్యోతి నే నన్నా అంటే నేను భరించలేను. అదీకాక నేను అప్రయోజకుణ్ణై ఉండి ఒక్క రోజు కూడా మీ అమ్మని సంతోషపెట్టలేదు. పైగా వాళ్ళను ఎంతో కష్టపెట్టాను. వేధించాను. చేసిన పాపం ఊరికే పోదు. ఈ రోజు అది అనుభవిస్తున్నాను. మనిషికి స్వర్గం, నరకం ఎక్కడో లేవు. అన్నీ ఈ భూమిమీదే ఉన్నాయి. మంచి చేస్తే మనసు స్వర్గం అనిపిస్తుంది. చెడు చేస్తే నరకం అనుభవిస్తాము. నే నా వాడు కళ్ళు కనిపించని కామంతో, స్వార్థంతో పశువుగా ప్రవర్తించాను. అన్నిటికీ ప్రతిఫలం అనుభవిస్తున్నాను. జ్యోతిని కష్టపెడితే అది నీకు జయం కాదు, సుధీర్. నా కోరిక మన్నిస్తావు కదూ?"

"నాన్నా, మీరు నన్ను సరిగా అర్థం చేసుకో లేదు. జ్యోతి మీద నా కెప్పుడూ కోపం లేదు. బయట అందరూ అన్ని రకాలుగా అంటూంటే, నాకు బాధగా ఉండేది. ఆ బాధలో ఎలా ప్రవర్తించే వాడినో నాకు తెలియదు. కాని, ఏమన్నా అన్న తరవాత ఆ రాత్రంతా కూర్చుని బాధపడే వాడిని. కొన్నిసార్లు ఏడ్చేవాణ్ణి. దాన్ని కష్టపెట్టాలనే ఉద్దేశం నా కెప్పుడూ లేదు."

రమణ ఏమీ మాట్లాడలేదు. అలా చూస్తూ ఉండిపోయాడు.

'అవును, నేను ఎవరినీ సరిగా అర్థం చేసుకో లేదు ఇన్ని రోజులూ. ఆఖరికి కన్న కొడుకును కూడా సరిగా అర్థం చేసుకోలేక పోయాను. ఇప్పుడైనా తెలుసుకున్నాను' అనుకున్నాడు మనసులో.

కొంచెంసేపుండి సుధీర్ అన్నాడు: "నాన్నా, మిమ్మల్ని ఒక విషయం అడుగు తాను, కాదనరుగా?"

"ఏమిటిరా అది?"

"జ్యోతికి మళ్ళీ పెళ్ళి చేద్దాం."

రమణ ఆలోచనలో పడ్డాడు. ఈ విషయం గురించి తాను చాలాసార్లు అనుకున్నాడు. కాని, అందరూ ఏమంటారు? లోకం హర్షిస్తుందా? వితంతు వివాహాన్ని అంగీకరించే విశాల హృదయం ఈ లోకానికి ఉందా? బంధువులంతా ఏమంటారు!

తండ్రి ఎంతసేపటికీ మాట్లాడక పోతే మళ్ళీ సుధీర్ అన్నాడు: "ఎవరే మంటారనే ఆలోచన పెట్టుకోవద్దు. పెళ్ళి చేస్తే ఒక రోజు అంటారు, రెండు రోజు లంటారు, మళ్ళీ పెళ్ళి చేశారని. తరవాత మామూలైపోతుంది. ఎవరో ఏదో అంటారని దాని జీవితాన్ని నాశనం చేస్తామా! ఏమైనా సరే, జ్యోతికి పెళ్ళి చెయ్యవలసిందే." పట్టుదలగా అన్నాడు సుధీర్.

• • •

"అమ్మా, జ్యోతీ! రా, తల్లీ! ఎన్నా ళ్ళకు నిన్ను చూశాను? రాధా, సుధీర్ రండి. ఇప్పుడు ఇల్లు కళకళలాడుతూంది. మరి మా అబ్బాయి పెళ్ళి జరగబో తూంది కదూ!" అంది కాంతమ్మ అంద రినీ ఇంటిలోనికి ఆహ్వానిస్తూ. ఆమె సంచితనానికి సుధీర్, జ్యోతి, రాధ ఆమెను మనసులోనే అభినందించారు.

• • •

ఆ రోజు శ్రావణ శుక్రవారం. ఉదయమే లేచి కాంతమ్మ జ్యోతికి తలంటి పోసింది. చక్కగా దువ్వి జడ వేసింది. కుంకుమ, కాటుక తెచ్చింది. "అమ్మా, జ్యోతీ! ఈ ఇంట్లోనే నీ కుంకుమ తుడిచివేశారమ్మా. ఈ ఇంట్లోనే మళ్ళీ వాటిని నీ కిస్తున్నాను" అంటూ జ్యోతి ముఖం తుడిచి, పౌడరు వేసి, బొట్టు, కాటుక పసిపాపకు పెట్టి నట్లు పెట్టింది. పట్టుచీర కట్టి, చేతుల నిండా బంగారు గాజులు, మట్టిగాజులు కలిపి వేసింది. తలనిండా పువ్వులు పెట్టి, మెడలో ముత్యాల హారం వేసి, కాళ్ళకు పారాణి రాసి—"రా, తల్లీ" అని పూజ గదిలోకి తీసుకు వెళ్ళింది. అక్కడ పూజాద్రవ్యాలన్నీ అమర్చి ఉన్నాయి. పువ్వులు, పళ్ళు అన్నీ ఉన్నాయి. "లలితా సహస్రనామ పూజ చేసి ఈ ప్రసాదం పెట్టమ్మా" అని గారెలు, పాయసం అక్కడ పెట్టింది.

జ్యోతి ఆమె చెప్పినట్లు చేసింది. దేవికి సాష్టాంగ నమస్కారం చేసి, ఆమె పాదాల వద్ద ఉన్న కుంకుమ తీసి నుదుట పెట్టుకుంది. కుంకుమ, అక్షింతలు, పువ్వులు కాంతమ్మ చేతిలో పెట్టి, ఆమె పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసింది.

అక్షింతలు, పువ్వులు వేసి—"కలకాలం నువ్వు కుంకుమలతో వర్ధిల్లు, తల్లీ" అని లేవనెత్తి మనసారా కౌగిలించుకుంది. "ఏదమ్మా నీ ముఖం తృప్తిగా చూడ నివ్వు" అని చూసి, దృష్టి తగులుతుందని బుగ్గన కాటుక పెట్టింది. "రా, తల్లీ! మీ మామయ్యకు నమస్కరిద్దువుగాని" అని తీసుకు వెళ్ళింది. జ్యోతి మామగారికి, రాధకు నమస్కరించింది. అందరూ జ్యోతిని తేరిపార చూశారు. 'అబ్బ! ఎంత అందంగా ఉంది!' అనుకున్నారు.

సుధీర్ కళ్ళనుండి ఆనందబాష్పాలు రాలాయి.

• • •

జ్యోతి, శ్యామసుందరం వివాహం తిరుమలేశుని సన్నిధానంలో, దగ్గిర బంధువుల సమక్షంలో నిరాడంబరంగా జరిగింది. వధూవరులు పెద్దలందరికీ నమస్క రించారు.

"అబ్బాయి చూడు—ఎంత చక్కగా ఉన్నాడో" అన్నారు కృష్ణమూర్తి భార్యతో.

"మీ పక్షపాతాన్ని పోనిచ్చుకున్నారు కాదు. నా కోడలు బంగారు బొమ్మలా ఉంటే, నల్లగా ఉన్న మీ కొడుకే అందంగా ఉన్నాడా" అంది కాంతమ్మ. సుధీర్ ఆనందానికి అంతు లేదు!

కొడుకు కేసి చూసి 'అక్కచెల్లెళ్ళంటే ప్రేమాదరాలు ఉండే సుధీర్ లాంటి వాళ్ళే సహోదరులు! నా లాంటి వాళ్ళు కారు!' అనుకున్నాడు రమణ.

'సుధీర్‌కు రమణ పోలిక రాలేదు!' అనుకుంది తులశమ్మ. 'ప్రసాద్ జీవితం కూడా ఒక దారిని పడింది. అన్ని బాధ్యతలు తీరిపోయాయి. ఇక శేష కాలం భగవద్ధ్యానంలో గడపాలి' అని ఆమె నిశ్చయించుకుంది.

"నా యందు చిత్తము గలవాడవు, నా యందు భక్తి గలవాడవు అయి, నన్ను ఆరాధించి నాకు నమస్కరింపుము.

సకలము నా యందు సమర్పించితివేని నన్ను పొందెదవు. సమస్త ధర్మములను విడిచి, నన్నొక్కని మాత్రము శరణు బొందుము. నేను సమస్త పాపముల నుండి నిన్ను విముక్తుని జేసెదను" అన్న శ్రీకృష్ణ భగవానుని 'గీతోపదేశం' తుల శమ్మ మనసులో మెదిలింది. శాంతా కారుడు, భుజగశయనుడు, పద్మనాభుడు మేఘవర్ణుడు, శుభాంగుడు, కమలనయనుడు అయిన లక్ష్మీకాంతుని ధ్యానంలో ఈ లోకాన్నే మరిచిపోయింది తులశమ్మ ✱

